317) శంకరాభరణం

ప॥ నీచిత్తము నాభాగ్యము నే నెంతటివాడను। యేచి నీవు రక్షించేదే యెక్కుడుపుణ్య మింతే॥

చ॥ పాటించి నీభావము పట్టవశమా తలచి।మేటినామనసు నీకు మీదెత్తుటింతే।
నూటికైన నీనామము నుడుగగవశమా। మాటలు నీసెలవుగా నుట్టుపెట్టు టింతే॥

చ॥ వేవేలైన నీకథలు వినగ నాతరమా। సోవగా వీనులు తావు చూపుట యింతే।
దేవ నీసాకారము ద్రిష్టించనావశమా। పావనముగా నందులో బనిగొను టింతే॥

చ॥ గట్టిగా నిన్ను బూజించ గమ్మటి నావసమా। నెట్టన నామేను నీకు నేమించు టింతే।
పట్టపలమేల్మంగపతివి శ్రీవేంకటేశ। జట్టిగొను కొరకు నీశరణను టింతే॥